The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు (దక్కన్)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn) WEDNESDAY 24-5-33

సంపుటము ౮ } శా॥ శ ౧౮౫౫ శ్రీముఖనామసం॥ వైశాఖ ఒ॥౧౫ బుధవారము ౧౯-౮=౧౩౪౨ ఫ॥ { సంచిక ౬

ప్రకటన

రక్షితవిద్యార్థులకు తెలియజేయునది ఏమనగా ... మాసములో స్కాలర్ షిప్పులు పొందుటకు 15 ... 42 ఫ. లోపల తమ దరఖాస్తులను ... పంపవలెను. ... తర్వాత వచ్చు దరఖాస్తులు మంజూరు కానేరవు. 15 ... స్కాలర్ షిప్పులు ఇవ్వబడును. దరఖాస్తులు ... వారి జీవనము, చదివిన ... వయస్సు, మరియు ముల్కీ ... దరఖాస్తులతో ... పంపవలెను. అసంపూర్తి ... దరఖాస్తులు మంజూరు కానేరవు.

14—8—42

ఇట్లు
సెక్రటరి, రెడ్డిహాస్టల్.

మలయాలో భారతీయులు

(డాక్టరు బంక సుందరరావుగారు)

పెనాంగు, మే ౧౧—

ఏప్రియల్ ౨౫ వ తారీఖున నేను బ్రిటిషు ఇండియా స్టీము నావిగేషన్ కంపెనీవారి „రాజూలా" అను పడవమీద ప్రయాణముచేసి యీ నెల ౪ వ తారీఖున పెనాంగు రేవు పట్టణమును చేరియుంటిని. అనగా పదికొండుదినములు సముద్ర యానమైన తరువాత తిరుగ భూమిని త్రొక్కగల్గితిని. సముద్రప్రయాణమనిన నాకు క్రొత్త గాదు. నేను యింగ్లాండునుండి ౧౯౩౧ డిశంబరులో [illegible] భారతదేశమును చేరినప్పుడు యిరువది మూడుదినములు సముద్ర ప్రయాణము చేసియుంటిని. పైగా, యీ పదికొండుదినముల మలయా ప్రయాణము ఉపద్రవములు లేకుండా జరుపబడెను. సముద్రము శాంతస్వభావమును దాల్చెను. రాజూలా తొమ్మిదివేల టన్నుల బరువుగలది. కంటుకు ఎదమైళ్ళపై పడవ ప్రయాణము చేయగలదు. అన్ని విధముల యీ బోటుప్రయాణము మలయా ప్రయాణము ఉత్సాహ ప్రదముగా జరుగుటకు వీలుకలుగ చేసిన [illegible] సుఖమునకు మారుదలగా వెరిసిన ఆనందము కలుగ జేసినది

కాని, మలయా ప్రయాణము, భారతదేశపు కార్మికుల [illegible] (ఇట్టివి, అండమాను ద్వీప ప్రభుత్వము [illegible] వ్యవహరింపబడినవని [illegible] యితర దేశములకు పలసపోవు భారతీయుల యొక్క మనోభావములకు కొరతలేకుండ చేసియుండుటచేత, మాకీ ఆ నుపదముమ నేను ఈయుపన్యాసమునందు ఉపయోగించవలెను కవలసియున్నది. „రాజూలా" „రోనా" స్టీమరులు మన ప్రభుత్వమువారియొక్క సూచనల ప్రకారము భారత భూమిని మలయాదేశముతో కలుపుటకు గాను నిర్మింపబడినవి. వీటిని మాలీపదవలని వ్యవహరించుట మలయాలో రివాజుయున్నది. ఏలయన ఇవి భారత కార్మికులకొరకే నిర్మింపబడి యుండుటచేతను, మొదటి రెండవతరగతి ప్రయాణీకులు హెచ్చుగా ప్రయాణము చేయక పోవుటచేతను ఈ పడవలు ఈవిధముగా పిలువబడుచున్నవి. మీకొక ఉదాహరణ మిచ్చెదను. ముఖ్యముగా మలయానుండి గతరెండు సంవత్సరములలోను భారతీయులు భుక్తిక్షామముచే ఏడింపబడుటచే ప్రభుత్వము వారిచే తిరుగ భారతభూమికి నిర్బంధవిధమున తీసు పంపబడుచున్నారు. రాజూలా రోనాలు పెనాంగునుండి భారతదేశమునకు ప్రతి సంవత్సరము మూడునాలుగువేల భారత కార్మికులను తీసుకొనివచ్చుట సహజమైయున్నది. కాని మొదటి రెండవ తరగతుల ప్రయాణీకులు అన్నివేళలయందు యుండరు. నా ప్రయాణమునందు [illegible] కార్మికులు గాక మంది మొదటి రెండవతరగతుల ప్రయాణీకులు రాజూలామీద మలయాకు వచ్చిరి

నేను ఈ పదికొండుల ప్రయాణము కార్మికులను కష్టపునిచెప్పియుంటిని ఎంత మాంద్యముగా నడచినను, రాజూలా చెన్నపట్నము నుండి పెనాంగుకు అయిదు రోజులలో చేర గలదు ఇప్పుడున్నదో, [illegible] పట్నమునుండి బయలుదేరి, పాండిచెరి కారైకాలు, నాగపట్నము చేరిన గాని „రాజూలా", „రోనా"లు తూర్పు ముఖముగా ప్రయాణముచేసి పెనాంగు చేరజాలవు ఈ విధముగా నాలుగున్నర రోజులు భారత దేశముయొక్క నవ్యప్రతీరమును చూచుచునే, ప్రయాణీకులు అనవసరముగా క్లేశపడవలసి వచ్చుచున్నది నేను దీనికి కారణ [illegible] తెలుసుకొనుటకుగాను అధికారులను ప్రశ్నించియుంటిని [illegible] ఇవి [illegible] పైన చెప్పబడిన రేవులందు ఆపుట యీ విధమైన సముద్రమార్గము కంపెనీవారిచే నిర్ణయింపబడినది ఈ విషయము నేను తీవ్రముగా ఖండించవలయును మొదటిది యీ రేవులలో విశేషమైన వ్యాపారము కొరవడుటచేతనేయు, [illegible] (ముఖ్యముగా పోర్టునోవా) రేవు పట్నములు [illegible] యించుచున్నవనియు అందరును ఎరిగిన విషయమే. పైగా యీ పడవలను „మాలీ" పడవలని పేరు పెట్టియుండెరి „మాలీ" లకోసము ప్రభుత్వమువారి షరతుల ప్రకారము నిర్మింపబడి యున్నది భారతదేశ కార్మికులు మలయాకు వచ్చిపోవుటకు గాను కంపెనీవారు యీ మార్గమును ఏర్పాటు చేసినదనుకొనగాను మలయా ప్రభుత్వము వారి వద్దనుండి సంవత్సరమునకు ఆ యిరవదివేల రూపాయలవరకు „సబ్సిడీ" (సహాయ ధనమును) కంపెనీవారు పుచ్చుకొనుచుండిరి ఇంతేకాకుండా, మన దేశము నుండి మలయాలకు తపాలాను కొనిపోవుటకు గాను ప్రత్యేకమైన సంబళమును పీరికి ఇచ్చుచున్నది. ఇట్టి [illegible] [illegible] [illegible] ప్రయాణీకులను [illegible] [illegible]

సమాధాన మిచ్చినవ్పుడు. ఈ అగ్రకుస్థితి విషయములో రెండు పడవలకు వారము విడిచి వారము చెన్నపట్నమునుండి నాగపట్నమునుండి యిదివరలోవలె నడుపవలెనని కోరుటకు తగిన పరిస్థితులు లేవుకొని, యితర స్టీమరు సర్వీసులలోను అనవసర కాలయాపనము చేసి ప్రయాణీకులకు కష్టపెట్టుట సమంజసముగాదు. నాగపట్నమునుండి చెన్నపట్నమునకు వచ్చి సరాసరి పినాంగునకు వచ్చినచో రెండవ తరగతుల ప్రయాణీకులకు చాలా కష్టముండదు. నాగపట్నమునందు పోర్టుపనిలేదు. నుపోను సముద్రములో మూడు నాలుగు మైళ్ళ దూరమున పడవ నిలుచుచుండును. ఇందువలన ప్రయాణీకులు నాగపట్నము మీదుగా పినాంగునకు పోవుటకు యిష్టపడుదురు. చెన్నపట్నమునుండి పినాంగునకు పోవుట యుక్తమనుదురు. వివేకమైన జవాబు కలుగజేయవలెనని నేను ప్రశ్నించగా మా వదివిరియొక్క కష్టమును బాపు సమాధానమిచ్చెను. విశాఖపట్నము చిత్తూరు జిల్లాలనుండి ఆంధ్రులు యీ దేశముమీదుగా ప్రయాణము చేయుటలో కష్టములు పడవలెను. అదిగాక పోవునపు యినుకాపల్లినుండి చెన్నపట్నము మీదుగా పినాంగునకు పోవుట కష్టముగా నుండెదాలదు. పరిపాలనా ప్రయాణము అయిన గుంటూరు జిల్లాలో జరుగగలదు. ఇట్టి యవకాశమువలన కొంత దగలవారికి సులభప్రయాణము లభింపగలదు. సముద్రయానమునకు అలవాటు కాకున్నను, కూడి త్వరలో గమ్యస్థానమును చేరగలరు. ఈ విషయములను ఖానత, మద్రాసు ప్రభుత్వము లవారు గమనించవలెనని కోరుచున్నారు.

౩౭౫ వేల ఆంధ్రులు మలయాలో గలరు భారతీయుల సంఖ్య

ఇంత ఉపోద్ఘాత మేలయని పాఠకులు అడుగవచ్చును. మలయాదేశమునందు ౧౯౩౧ జనాభా లెక్కల ప్రకారము ౬౨౪,౦౦౦ భారతీయులు కలరు. ఇందు ౩౭౫,౦౦౦ తెలుగువారు ఉన్నట్లున్నారు. ఈ విషయములు భారతభూమియందు సంఖ్యాబలముకు తెలిపియుండెను. ముఖ్యముగా ఆంధ్ర రాష్ట్రమునందు మిగిలిన అజ్ఞానము ప్రబలియుండుటచేత సముద్రాంతరాంధ్రులను గురించి ప్రశ్నింపవలసిన అవసరము లేకపోవుచున్నది. ఈ పర్యటనము మనకిచ్చిన ప్రత్యేకముగా గ్రామములున్న వ్యాసములందు ఆంధ్రులను గురించి నేను విశదముగా చర్చచేయగలను. కాని, మలయాలో యున్నది లేదనే మిగా ఆంధ్రులున్నారని మాత్రము మనము యిప్పుడు గమనించ కలయును.

మలయామందు అసలు కలవనైన భారతీయులు ఎన్ని సని నేను చెప్పియుంటిని. వీరెవ్వరివారు? ఏ గనుడగాను వుల యూను పొందుచున్నారు? ఏ విధముగా మలయాను తీసికొని పోవడినారు! విద్యాబుద్ధులేమి! భావిస్థితి ఎట్లున్నది. భవిష్యత్తు ఏట్లు మెట్లుండెను? అను విషయముల గురించి చర్చించుటకుగాను నేను మలయా చేరియున్నాను. రాబోవు వ్యాసములలో యీ సమస్యా పరిష్కారమును నేను చేయ [illegible] కానరియున్నాను. ఇందువల్లనే ఈ భారతీయులయొక్క [illegible] స్వభావములను సూచించి నిరవించెదను.

చరిత్రకాలములో భారతీయులు మూల ప్రాచ్య దేశములను ఆక్రమించి, హైందవ నాగరికతను అదేశములందు

[illegible] ప్రతి [illegible] కలదు. [illegible] సుమత్రా, కాంబోడియాయందలి [illegible], బోర్ణ [illegible] మొదలగు దేశములందును [illegible] మహమ్మదీయ [illegible] నేడు, యీ సంబంధ [illegible] ప్రబల [illegible] మలయాయందు మహమ్మదీ [illegible] లవివిధముగా యుండుట కట్టడించెను. [illegible] కుదిరిన తర్వాత ప్రాచీన [illegible] (మలయా యందలి ఒక పరగణా) మహమ్మదీయ [illegible] ఆక్రమణలోనికి వచ్చి [illegible] పరిచిన పట్టణముతో వ్యాపారము చేసి యున్నటుల చరిత్ర [illegible] విదితమైనది. నవీన యుగమునందే ప్రారంభమగుట [illegible] బ్రిటిషువారి స్వాధీనమై యుండెను. అప్పటినుండి క్రమ [illegible] ముగా మలయాదేశ [illegible] ఆక్రమింపబడి బ్రిటిషువారి [illegible] వచ్చియుండెను. బ్రిటిషువారి పలుకుబడితో బాటు [illegible] కాన్పు [illegible] ప్రవాసము విస్తరించెను [illegible].

ఈ విషయమ [illegible] లాంటి నేను విశ్లేషముగా వ్రాయవలెయును. బ్రిటిషు సామ్రాజ్య రాజకీయ సిద్ధాంతములలో ఆర్థిక విషయములు ప్రా [illegible] జెంది యున్నవి. మలయా దేశము పాశ్చాత్యుల [illegible] బడినప్పటినుండియు, పాశ్చాత్య వాణిజ్య [illegible] లలో మిక్కుటముగు ప్రత్య తీసుకొనవలసిన [illegible] దేశము సారవంతమైనది. [illegible] సౌకర్యములు లేవు. ప్రభుత్వ [illegible] భూమిని ధరకు కృషి చేయుటకు పంపిన [illegible] మలయా యొక్క ముఖ్యమైన [illegible]. అప్పుడు బాగుచేసిన రబ్బరు భారతీయుల [illegible]. భూమిని త్రవ్వినచో ఖనిజ నాగము [illegible] గలదు. ఈ రెండు పదార్థములు పాశ్చాత్య దేశముల [illegible]. కనుక, వాణిజ్య పారిశ్రామిక ప్రయత్నముల [illegible] ముఖ్యము.

కాని [illegible] పరిపూర్ణమైన మనుష్య బలము మండదు. [illegible] మన ఉపదేశములలో కార్మిక సృష్టిని [illegible] గౌరవహీనమని పైన [illegible] వేతనములు [illegible] ప్రయత్నించెను. కాని [illegible] యైనట్టి, నికరమైనట్టి, నమ్మకమైనట్టి కార్మికుల [illegible]. మలయా బ్రిటిషు వారి రాజ్యము [illegible] తెల్లవారి యొక్క [illegible] సిద్ధమైనవాడు. [illegible] అల్పసంతోషి. యింకేమి కావలెను [illegible] మన ప్రభుత్వము [illegible] మలయా ప్రభుత్వముయొక్క కోరిక మీద భారతీయులు [illegible] చేయుటకు వచ్చిరి. „ఎమిగ్రేషన్" యనిపేరు [illegible] గమనింపదలయును. నేటివల మీద యీ సమస్య [illegible] పనివారి [illegible] మన ప్రభు [illegible] సృష్టియుండెను నవవరము లేదు. ఈ విధముగా [illegible] కార్మిక ప్రవాసము మలయాయందు మొదలయెను. [illegible] యీ విధముగా సాగియుండెను. ౧౯౩౭ లో [illegible] యీ పరిస్థితులు చాలవరకు మారలేదు.

మలయా ప్రస్తు [illegible] అధికారులు చెన్నపట్నము నాగపట్నములందు [illegible] దీని యొక్క ఉపాధికారులు కంగాణీలమూలమునవారి [illegible] ముఖ్యముగా

తమిళ ఆంధ్రదేశములందు ప్రచారముసల్పి, మలయాకు పోయినచో ద్రవ్యలాభము కలుగునని ప్రోత్సహించి మన నేవ్యగాండ్రను ఆకర్షించుచుండిరి. వీరికి కావలసిన ఖర్చులను వివిధా నిచ్చి [illegible] ఖర్చులు [illegible] వీరిని మలయాకు „ఎమిగ్రేషన్" చేయుట సంభవించెను. మలయా దేశపు నివాసులుకు [illegible] తెలియదు. తెలిపుటయుండదు. ఇట్టి స్వేచ్ఛ [illegible] లక్షల కొలది భారతీయులు మలయాలోని [illegible] లోబడియున్నారు. సుత్తి నాగళ్ళ గమలందు పనిచేయుటకుగాను [illegible]. నూటికి తొంబదియైదుపాళ్ళు భారతీయులు మలయాయందు యీనాటికిని [illegible] యున్నారు. పిదకాక, వర్తకులు, ప్రభుత్వోద్యోగులు [illegible] మలయా భారతీయులను [illegible] గలరు.

ఈ అసంఖ్యాక భారతీయులలో రకముల యొక్క సంఖ్య [illegible]. తరువాత ఆంధ్రులు, మలయాళీలు, పంజాబీయులు ప్రాముఖ్యము [illegible]. వీరి యొక్క కష్టసుఖములను గురించి రాబోవు వ్యాసములలో నేను వ్రాయగలను.

తేయాకు రవాణా క్రొత్త నియమములు

ఇండియా ప్రభుత్వ ప్రకటన

సిమ్లా, మే ౧౯:—

తేయాకు రవాణాను గురించిన కొన్ని క్రొత్త నియమములు మేనెల ౨౧ తేదీ నుండి అమలులోనికి వచ్చును. ఈ నియమములు రేపు ఇండియా ప్రభుత్వ గెజెట్టుయొక్క అసాధారణ ప్రకటనయందు ప్రచురింపబడును.

లైసెన్సులేని తేయాకు [illegible] బ్రిటిషు ఇండియా భారతదేశమునుండి ఎగుమతి చేయుటకు వీలులేదు. సరియైన లైసెన్సులను జారీచేయుటకై ఒక లైసెన్సింగు కమిటీ ఏర్పాటు చేయబడును. ఆకమిటీయందు [illegible] సభ్యులుందురు. తేయాకుతోటల [illegible] ప్రతినిధులు [illegible] కమిటీలో [illegible]. ఈకమిటీయొక్క కార్యాలయము కలకత్తాలోను, [illegible] యుండును.

ఏటేట నెలకొను ఎంత తేయాకు యీ దేశమునుండి విదేశములకు ఎగుమతి కావలెనని అంతర్జాతీయ [illegible] చెప్పును. ౧౯౩౪, ౧౯౩౫, ౧౯౩౬ సంవత్సరములలో యీ దేశమునుండి ఎగుమతి చేయబడిన తేయాకు [illegible] ప్రమాణమే యీ కమిటీవారికి ఆధార ప్రమాణముగా నుండగలదు. ఏటేట యీదేశమునుండి ఎంత తేయాకు ఎగుమతి కావలెనో నిర్ణయించుట కొరకే కమిటీ యుండును. ఆ కమిటీలో [illegible] యొక్క యీ దేశములొ [illegible] వెళ్లు [illegible] యొక్క ప్రతినిధులుందురు. ఆకమిటీ నిర్ణయమును ఇండియా గవర్నమెంటు ఆమోదింపవలెను.

కరుణ ప్రత్యేక ప్రమాణమును మించినంత తేయాకు వ్యాపారము ఎగుమతి చేసికొనుటకై లైసెన్సు కమిటీవారికి లైసెన్సు యీయగలదు.

ఒక దేశము నుండి [illegible] మరొక దేశమునకు ఎగుమతి యగుచున్న తేయాకునకు యీ లైసెన్సు అవసరము లేదు.

ఏడిన వారి [illegible] ప్రయాణీకులు [illegible] ఒక సేరు వరకు తేయాకును ఈలైసెన్సు అవసరము లేదు.

పోస్టు [illegible] పార్సెలుగా పంపబడే తేయాకునకు లైసెన్సు అక్కరలేదు.

[illegible] పై కొన్న తేయాకునకు లైసెన్సు అక్కరలేదు.

[illegible] పాటించక తేయాకు ఎగుమతి చేయువారు లైసెన్సును పొందవలెను.

లైసెన్సు కమిటీయొక్క నిర్ణయములను అనవసరమైతే తొలగించుటకు ఇండియా గవర్న మెంటు అధికారము కలదు.

విభాగ ప్రతికూలుర మాటను ఒప్పుకొనుడు

హార్సుగారికి యు. పిటర్ స్లైం ఉ. గు, (?)

సామాన్య సందేశము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

కోలు, ఖుబూలియతులు.

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలమగునట్లు, మంచి వస్తులు చేర్చి, అందమగు కాగిదముపై ముద్రించబడినవి. ౧౦౦ కి రు ౨ లు. టప్పాఖర్చు లు ప్రత్యేకము.

పాంసరీనోట్లు

బలిష్టమగు కాగిదమున ముద్రించ బడినవి.

౧౦౦ కి రు ౨ లు. టప్పా ఖర్చులువేరు.

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధము చేయ బడును.

రసీదు ఫారములు, చెక్కుఫారములు, దరఖాస్తు ఫారములు, టికటు బుక్కులు, అప్పుపత్రములు మొదలగునవి అన్నియు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండ ముద్రాక్షరశాల,
త్రూపుబజారు, హైదరాబాదు

లాంగేపద్ధతి కూడదు

కాంగ్రెసుపద్ధతిగూర్చి సుభాసుబోసు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

“మహమ్మదాలిని, కాంగ్రెసుకు పోవాలె”

దయ్యముపట్టిన ఒక బాలుని మాట

[illegible]

కాష్గరు పట్టుకొనబడుట

ఇంకో చీనా అల్లరులు

[illegible]

[illegible]

[illegible]

స్వదేశి స్వచ్ఛమైన ఖాదిగుడ్డల కుతూహలులకు

మిగుల మంచి రకములు, చౌకసమయము

[illegible]

ఖాదీ వస్త్రాలయము

[illegible]

ఆల్వారు మహారాజుగారి కొకటే మాట

గవర్నరుజనరలు ఏజంటుగారి కచ్చితమైన సలహా

ఆల్వారు మహారాజుగారు రెండేండ్లవరకు సంస్థానము వదలివెళ్ళిన పోవలెను, లేదా ఆల్వారులోను బయటను ఉద్రేకమును కల్గించుచున్న ఆల్వారు సంస్థాన పరిస్థితులను విచారించుటకు ఒక కమిషనును ఏర్పాటుచేయు మాటకు ఒప్పుకొనవలెను. ఇట్టి కచ్చితమైన సలహాను గవర్నరు జనరలు తరపున రాజపుత్ర సంస్థానములకు ఏజంటగు కర్నలు ఓగిల్విగారు ఆల్వారు మహారాజగారి కిచ్చిరని "హిందూస్థాన్ టైమ్సు" పత్రిక తెల్పుచున్నది. పై రెండుపక్షములలో ఏదో ఒకపక్షమును మహారాజుగారు ౪౮ గంటలలోగా తీర్మానించుకొనవలెనట.

ఈ కఠినమైన నోటీసును చూడగనే ఆల్వారు మహారాజగారుదిగ్భ్రాంతులై ప్రభుత్వమువారు అట్లుతీర్మానించుటకు కారణములేమో తెల్పవలసినదనియు, ఆకస్మికముగ అట్టి కచ్చితమైనసూచన చేయుట మంచిదిగాదనియు రాజప్రతినిధిగారికి దెల్పిరట.

ఈకఠినమైన నోటీసు సంస్థానాధిపతుల గౌరవమునకు భంగకరమని తలచి ఈ సందర్భములో పాటియాలా మహారాజగారును, భావల్పూరు మహారాజగారును రాజప్రతినిధి దర్శనార్థమై వచ్చియున్నారట. సంస్థానాధిపతులలో కలవరము జనించినది.

మహారాజుగారికి సంచారము ప్రధాన మంత్రికి సర్వాధికారము

సిమ్లాలో ఒక కమ్యూనికు యిట్లుదెల్పుచున్నది:—ఆల్వారు మహారాజుగారు మే ౨౨ వ తేదినాడు మౌంటు ఆబుకు పోవుటకై బయలుదేరిరనియు అచటినుండి వారు చాలకాలము నుండి కోరుచుండిన యూరపు ప్రయాణమును, యితరదేశ ప్రయాణమును సాగించెదరనియు తెలియుచున్నది. మహారాజగారు తమ సంస్థానములో లేనంతకాలము పరిపాలన నిర్వహించుటకును సంస్థానములో గందరగోళములకు కారణమైన పరిస్థితులను చక్కబెట్టుటకును ప్రధానమంత్రికి సంపూర్ణాధికారముండును.

ఆల్వారు అల్లరులు

ఇండియా ప్రభుత్వప్రకటన

మే నెల ౭ వ తేది మొహరము సందర్భమున తిజారాలో అల్లరులు జరిగిన పిమ్మట అచట శాంతిరక్షణకు ౯ వ తేదివరకును ఇండియా ప్రభుత్వమువారి సేనలచట నుండెను. కొంతమంది హిందువులు పట్టణమును వదలిపోయిరి. దానిని గూర్చి చాలవదంతులు వ్యాపించినవి. మరల అల్లరులు జరుగకుండ ప్రభుత్వమువారి గుర్రపు దళమును కాల్బలమును మరలతిజారాకు పంపుటకు ఉత్తరవు చేయబడినది. ఈ విషయములు సిమ్లాలోని యొక కమ్యూనికులో దెల్పబడినవి.

మహారాజుగారు రాజ్యమును వీడుట ఎందుకు?

ఆల్వారు పరిపాలనలో ఏలోపమువలన ఇండియా ప్రభుత్వమువారు ఆల్వారు మహారాజగారిని సంస్థానము వదలి పొమ్మనుచున్నారో యాథిగా తెలియుటలేదు. అసలు అధికారులవల్ల ఏమియు బయటపడకున్నను బహుశా సంస్థాన పరిపాలనమునకు కావలసిన డబ్బు దిక్కునట్లున్నది. ఉన్న బొక్కస మంతయు ఖాళీయైపోయినట్లుగ ఉన్నది. భూమిశిస్తులు క్రమముగా వసూలుకాలేదు. అదియట్లుండ, యిదివరకే శిస్తులో కొంతభాగము మాఫీ చేయబడియుండెను. సంస్థానములోనే ఎక్కడనైనా అప్పుచేయుటకు మహారాజగారు యత్నించిరిగాని అప్పు పుట్టదాయె. ఇండియాప్రభుత్వమువారు అప్పివ్వవలసిన అవసరమేర్పడుటచే వారు కొన్ని షరతులకు మహారాజగారొప్పుకొనవలసినట్లు కోరినటులున్నది. అందులో ముఖ్యమైనది మహారాజగారు తమ ఖర్చును రెండు లక్షలకును మూడు లక్షలకును మధ్యకు వచ్చునట్లు కత్తిరించుకొనవలె ననునది. ఈ విషయమునసే సంస్థాన పరిపాలనలో నియమింపబడిన బ్రిటిషు అధికారులకును మహారాజగారికిని మనస్పర్ధ కలియ నందుచే ప్రస్తుతస్థితి యేర్పడినట్లున్నది. మహారాజగారు సంస్థానము వదలి విదేశసంచారములో నుండునప్పుడు ప్రధాన మంత్రియగు యఫ్. వి. వీలీగారు సంస్థాన పరిపాలన భారమంతటిని వహించెదరు. రాజప్రతినిధిగారు వీరికి సర్వాధికారము నిచ్చినారు. మహారాజగారు కూడ ఒప్పుకొన్నారట. వీలీగారు పరిపాలన ఖర్చును తగ్గించు ఉపాయము నొకదానిని సిద్ధము చేసినారట. ఆ ఉపాయమును కఠినముగా అవలంబించెదరట.

ఆల్వారుగతిగూర్చి బ్రిటిషు పత్రికల వ్యాఖ్యానములు

ఆశ్చర్యమేమి లేదు

"తన సంస్థానముయొక్క కోశమును [illegible] స్వీకరించుటయందు బ్రిటిషు అధికారుల [illegible] దన్నైన తోడ్పడవలెను. లేదా కొంతకాలము సంస్థానము వదలివెళ్ళిన పోవలెను అని ఆల్వారు మహారాజుగారికి ఖండితముగా చెప్పుటలో [illegible] మేమిలేదు. ప్రాచ్యదేశములన్నియు అపూర్వ [illegible] రీతిగతిని పురోభివృద్ధి జెందుచున్నపుడు ఇండియా ప్రభుత్వమువారు దేశీయసంస్థానముల విషయమును గమనించకుండ [illegible]రు.

దేశమునందు తక్కిన భాగము [illegible] సాహచర్యమువలన సంస్థానముల [illegible] దానంతట అదియే యిప్పటికన్న [illegible] భారతసమాహారము (ఇండియన్ ఫెడరేషన్) యొక్క ఒక బాధమిదియే" అని 'డెయిలీ టెలిగ్రాఫు' పత్రిక వ్రాసినది.

"రాజుగారి డబ్బుమాత్రమే కాదు

"మాంచెస్టరుగార్డియను" [illegible] సంస్థానములో చిక్కుల సన్నివేశము [illegible] యిట్లు నుడువుచున్నది. "ఆ సంస్థానము [illegible] పరిపాలించు బ్రిటిషు అధికారులు మహా[illegible] గారి సొంతఖర్చుల కుపయోగింపబడు డబ్బు [illegible] గాక యింకను యితరముల ననేకములను [illegible] వలసియుండును. వారు ఆల్వారు సంస్థా[illegible] దానికంటె ఎక్కువ అదృష్టముగల [illegible] లవారి అభివృద్ధితో సమానము జేయు[illegible]

ప్రకటన

మా పత్రికను క్రింద తెలిపిన స్థలములలో ఏజంటులు కావలెను :—

మహబూబునగరు — గద్వాల
వరంగల్లు — [illegible]
కరీంనగరము — [illegible]
మెదకు — కొల్లాపురము
వివరములు వ్రాసి కనుగొనుడు.

మేనేజరు

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ వైశాఖ బ॥౧౫
బుధవారము

ప్రభుత్వమువారి కమ్యూనిక్కు

గస్తీనిషాన్ నెం ౫౩ ను గూర్చి ఇటీవల మ. ఘ. న. ప్రభుత్వమువారు ప్రకటించిన "కమ్యూనిక్" యొక్క తెనుగు అనువాదము గత [illegible] పూర్తిగా ప్రకటించబడినది. ఈ గస్తీ [illegible] [illegible] యీ యనిన [illegible] జరుగు [illegible] సభల విషయములో నిర్బంధములు [illegible] ప్రజాభిప్రాయము [illegible] [illegible] పత్రికల ముఖ [illegible] సభా [illegible] వ్యక్తీకరించబడి [illegible] పత్రికలందును [illegible] [illegible] జరిగినవి [illegible] మా [illegible] [illegible] యొక్క మూ [illegible] ప్రభుత్వమువారి [illegible] కమిటీ [illegible] [illegible] పోలీసుశాఖా మంత్రు [illegible] శ్రీ [illegible], సభానమావేశము [illegible] కమిటీవారి రాయబార [illegible] వచ్చి ప్రభుత్వమువారి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కమిటీవారి రాయబారము [illegible] [illegible] ౧౩౪౭ ఫ. [illegible] పోలీసుశాఖా [illegible] [illegible] [illegible] [illegible] సన్నిధికి [illegible] ఈ రాయబారమునందు [illegible] (శ్రీయుతులు [illegible] రామచంద్రనాయకు ఎం. ఏ. బారిష్టరు, కాశీనాథరావు వైద్యా [illegible] ఏ. ఎన్. ఎల్. బి. గార్లును), [illegible] మహమ్మదీయ సభ్యులు (మౌల్వీ సిరాజుల్ హసన్ తిర్మిజి, మౌల్వీ అబుల్ హసన్ సయ్యదలీ గార్లును), కమిటీ కార్యదర్శియు మొక్క ము [illegible] [illegible]. [illegible] [illegible] గల పౌరులు; న్యాయవాదులలో ప్రముఖులు; ప్రజాసేవా తత్పరులు అను విషయము [illegible] తెలిసినదే. సుమారు [illegible] [illegible] శ్రీమంత్రి వర్యులు శ్రద్ధగా [illegible] కష్టములు వినిరి. వ్రాత పూర్వకముగా సమర్పించబడిన విజ్ఞప్తిని [illegible]కొనిరి. సంగతి సందర్భముల చర్చించిరి. ఈ విషయము ను ప్రభుత్వ[illegible]వారి యెదుట బెట్టుదమని వాగ్దాన మొసగిరి. [illegible] వాత ఏమి పర్యవసానము జరిగిన దని గస్తీ [illegible] కమిటీవారిని మేము విచారించగా, ఇంక నేమియు తెలలేదనియు ప్రభుత్వమువారికి [illegible] విన్నప మంపుకొన్నామనియు వారు మా [illegible] [illegible]. ఇంతలో ౧౦ తీదు ౧౩౪౭ ఫ. నాటి [illegible] ఈ విషయమైన "ప్రభుత్వమువారి కమ్యూనిక్కు" మ. ఘ. ప్రభువులం [illegible] అంగీ[illegible]తో బయలు వెడలెను.

మేమీకమ్యూనిక్కునందు గస్తీ రద్దు [illegible]. లేక దానిలోని కఠిన నిబంధనలను మార్పులైనా జరిగియుండ వలయునని యాతుర పడి చూచితిమి. అందును రాజకీయేతరములగు సభల విషయములో [illegible] నియమములను తొలగించి, రాజకీయ సభలకు మాత్రము నిర్బంధములు [illegible] విశ్వసించి యుంటిమి. అంతేకాదు, మా [illegible] యభిప్రాయము [illegible]యనియు, అ ప్రకారమే [illegible] కానున్నదనియు కర్ణాకర్ణిగా వినియుంటిమి. కాని "కమ్యూనిక్కు"ను ఆమూలాగ్రము చదివిన మీదట గస్తీలోని నిబంధనలు మాత్రము సడలలేదనియు, మీదు మిక్కిలి యొకటి రెండు అననుకూలము లు హెచ్చినవనియు మాకు తోచినది.

అయినను, ఒకయంశము సంతోషజనకముగ నున్నది. అదేదన ఈ కమ్యూనిక్కులో చెప్ప బడిన ప్రకారము, పత్రికలలో వెలువడిన కొన్ని యాక్షేపణములు ఈ కమ్యూనిక్కు వెడలుటకు కారణమైనట్లు తోచుచున్నది. గస్తీకమిటీవారి రాయబారమునకు [illegible], లేక ఆ విషయమునకు ప్రభుత్వమువారి యాలోచనయం దున్నదాయని కొంత యాందోళనము కలుగు చున్నది. [illegible] రాయబారమువారి విజ్ఞప్తి యింకను ప్రభుత్వ[illegible] కాలేదని [illegible] [illegible] కారణము కలదు [illegible] ఇదియే [illegible] [illegible]యమైనచో, కమ్యూనిక్కునందు రాయబారమును గూర్చి యుల్లేఖనము (refernce) తప్పక [illegible] యుండును. బాబెహుకూమతు సభ్యుల యాజ్ఞానుసారము ఆహ్వానించబడిన రాయబారముయొక్క విజ్ఞప్తి లిఖితముగను, వాగ్రూపము గ ప్రభుత్వమువారి యెదుటకు వచ్చి, దానినాలో చించెదమని ప్రభుత్వమువారి పక్షమున శ్రీమంత్రి వర్యులు వాగ్దాన మొసగ్గిన మీదట కమిటీవా రికి జవాబు ఏదియు అందింపక ప్రభుత్వము వారు పత్రికలలోని వ్రాతల నుల్లేఖించి రాయ బారము ముట్టుటను బుద్ధిపూర్వకముగా మాను చున్నారని మేము నమ్మజాలము. కనుక రాయ బారమువారి [illegible] ఫలితముగ ముందు ఏదేని మార్పు వెలువడి వచ్చుననియు, దానివ్వారా గస్తీలోని నిర్బంధములు సడలింపబడవచ్చుననీ యు మాకు కొంత యాశకలదు. ఈ యాశ [illegible] వేరునో అడియాస యగునో ముందుగా [illegible] [illegible]లేము.

కొందరు మాయభిప్రాయముతో నేకీభ [illegible] "ఈ కమ్యూనిక్కే రాయబారమునకు జవాబు"అని రాయుగడ్డి వాదింపవచ్చును. ఆ వాదము కే సరియని తలచినచో, ఈ కమ్యూని క్కు నిరాశాజనకమని చెప్పవలయును. ప్రజల గస్తీయందలి నిర్బంధములు అవసరమేయని చూ పుటకు కారణము కనుపరుపబడినది. అదేదన "రాకపోకలను క్రమపరచుట, శాంతిని కాపా డుట మొదలగు పనులకొరకు ఏర్పాటులు అవస రము" అనునదియే యాకారణము. నిజామురాష్ట్ర ములోని ఏ గ్రామమునందుగాని కస్బాయందు గాని తుదకు రాజధానీయందుగాని యున్న "రాక పోకలు" "అశాంతి" బ్రిటిషుయిండియా కంటె హెచ్చనని మాకుతోచదు. మనరాజ ధానియైనను హిందూ దేశములోని కలకత్తా, బొంబాయి, మద్రాసు అను మూడు నగరముల తరువాతి నాల్గవది; వీని జనసంఖ్య క్రమముగా ౧౩ లక్షలు, ౧౧ లక్షలు, ౮ లక్షలు, ౪ లక్షలు అయియున్నవి. వస్తుతః బొంబాయిమును మొదటి మూడింటికన్నను హెచ్చు, అశాంతికూడ ఆ మూడిం టనే హెచ్చని ఈకాలమున పత్రికల చదువువా రందరెరుగుదురు. అట్టిస్థితిలో ఏ నగరమునను, ఏ రాజ్యమునను లేని బహిరంగ సభల నిర్బంధము నచ్చట, అమాయకులగు ప్రజలు, రాజభక్తియం దు ప్రసిద్ధిగల ప్రజలుగల ఈరాజ్యమున "రాక పోకల" కొరకు "శాంతి" కొరకు ప్రత్యేకముగా అవసరమైనదను సంగతి విచారణీయము. ఇట్టి సంగతు లింకను చెప్పదగినవి కలవు కాని వానిని సర్వజ్ఞులగు మాప్రభుత్వమువారికి కృతపరచదగిన అవసరము కనబడదు.

ఒక విషయమున మాత్రము ఈకమ్యూ నిక్కు [illegible] ఉపయోగిమనుచని నెరవేర్చినది. దానికిగాను దేశీయులందరు ప్రభుత్వమువారికి కృతజ్ఞులైయుండదగును. సుమారు ౧౩ సంవత్స రములనుండి ప్రజాకార్యతత్పరులగువారి [illegible] గ్రాహ్యముగనుండెనో పడిన్యాయవాదుల మెద డుకను [illegible]ండెనో, ఏది పరబ్రహ్మము వలె అవాఙ్మానస గోచరమైయుండెనో అట్టివస్తు వు చాలవరకు నిర్ధారణచేయబడినది. నిరాకార నిర్గుణ పరమాత్మవస్తువు సాకార సగుణముగా మనకు ప్రత్యక్షమైనది. అదేదియనగా "రాజకీ య సభలు" అననేమియో ఈకమ్యూనిక్కునందు నిర్వచింపబడినది. దీనివలన జిల్లాఅధికారులకును ప్రజలకును ఎట్టిసభలను ప్రభుత్వమువారు "రా జకీయసభలు" (సియాసీ)గా భావించుచున్నారో ఆవిషయము కొంతవరకైనను నిర్ధారణచేసికొను అవకాశము లభించినది. ఇది ప్రశంసనీయముగా ప్రజలకుకలిగిన ప్రబోధము! ఈ కమ్యూనికువలన [illegible] [illegible] ముందునశభల మార్గము [illegible] తొలగించునో లేక వివిధము లగు అన్వయములకు తావొసగి అంధకారము ఎక్కువపట్టుమ చేయునో భవిష్యత్తు నిర్ణయించ గలదు.

స్థానిక వార్తలు

ప్రతి మే ౧౧వ సెలవు రోజు

జరీదా గైరమామూలీ జిల్దు ౭౪ హైదరాబాద్ దక్కన్ ౧౫ తీరు ౧౩౪౭ ఫ ౫వ మొహరం ౧౩౫౭ ఆదివారము నం ౫

ఆలీజనాబ్ మహరాజా ఎహద్దను సలతను జలా హాజి ఘూలూమత్ వారి అజ్ఞవలన

ఇండిపెండెన్సు బజారులు నిజాం సర్కారువారికి అప్పగింపబడిన సందర్భమున సర్కారీ మహాశయాలను, దయాలను, తెలియుటకై ప్రకటింపబడుచున్నది

ఇండిపెండెన్సుబజారులు తిరుగువచ్చుట ఒక చరిత్రాత్మక విషయమును స్థిరపరచుచున్నది. కావున ముందు సంవత్సరములనుండి మేనెల ౧౧వ తేది ఒకదినము రాష్ట్రమంతటను సెలవు దినముగా ఏర్పరచవలయును.

ప్రజలకు తెలియుటకై ఈ జరీదా గైర్ మామూలీలో ప్రకటించవలెను.

ప్రభుత్వగారి సంతకము
౫వ మొహరం ౧౩౫౭
హైపీధముగా ఆమలులోనికి తేవలయును
ఫఖర్ యార్ జంగు బహదరు
మొతెమదు ఫైనాన్సు

యువతిని బలవంతముగ చెరుచుట

మే ౧౭వ తేదినాడు సికిందరాబాద్ ఆందరకా ఫ్లాట్ ఫారంలో మందు ౧౫ తులను ౧౮ యేండ్ల స్త్రీ తన చిన్న సత్రితో కూడ యింటికి పోవుచుండెను మధ్య స్వరమున సాపు మార్గములో చిన్నపిల్ల కొంచెము దూరము గా కొంచెము సేపు నిలిచెను. ఆ సమయమున కోటిగూడలో నుండు అబ్దుల్ అజీజు అను యువకుడును మరియొక్కరినలోనుండు వీంసు నేను బాలురు బలవంతముగా యీమె అధీనతను గా యెత్తుకొని ఒక గోడిలోనికి గొనిపోయిరి. ఆమె అరచుచుండగా నోటిగుడ్డను కుదిని అమెను చెరచిరి. అప్పుడే ఆటుపోవుచుండిన గులాంమహమ్మదు అనునతడు ఆమెతోడు పంగా నేరము పరుగెత్తిపోయిరి. అప్పుడు పోలీసులకు తెలిసి వారిని పట్టిరి. వారిపై చాలాను చేయుబడును.

గ్రంథ నిషేధము

కౌత్సూలలో ప్రకటింపబడుచున్న ఒటి "కాంగ్రెసు బుల్లెటిను" అను పేరుగల పుస్తకముల కాపీలు కన్నిందితి ని కళపరుచుకొని కలసినచో మహాఘోరశిక్ష విధించిన నిజాం ప్రభుత్వమువారు రాజాపించిచినారు.

రాకపోకలను నడుపు క్రొత్త ఏర్పాట్లు

బొంబాయిలోవలెనే హైదరాబాదులోను రాకపోకలను నడుపుటకు కొత్తవిధమైన సిగ్నల్సును పోలీసు శాఖవారు నాల్గుకోట్ల ఏర్పరచినారు. అచట బాగున్నచో తక్కినచోట్లను అట్లే చేయుబడును.

మితపాన సంఘ విరాళములు

కృష్ణయ్యగారి ప్రార్థన ౧౧౦ హాలీ సహాయులను, ప్యా రామ వాణీమంధు కాప్రబహాదూరు మూర్తిగారు ౫౦ కం. ఎక్కువ సహాయులను పికింద్రాబాదు మితపాన సంఘమునకు విరాళముల నిచ్చినట్లు గౌరవ కార్యదర్శిగారు తెలుపుచున్నారు.

గాజులయేట్ల మోటి

ఉస్మానియా విశ్వవిద్యాలయపు గ్రాజుయేట్లు కమిటీవారు ఉపన్యాసకులనుంచిన నిజాం ప్రసక్తమునకు ఒక చిన్న కట్టుకొన్నట్లు తెలియుచున్నది. జాగీరదారుడు, ప్రసిద్ధ కవికొండ్రు పాఠశాలయేట్లను కాపాడినచోట పొంది మీరందరి దిగ బారు కోరట.

ఖూనీకేసు, జూరీ విచారణ

గత శనివారమునాడు నవాబు మీర్జికి రామస్వామి బహాదురుగారు హైకోర్టులో ఫౌజ్దారీ పక్షపు జడ్జిగా కొంతమంది జూరీల సహాయమున సర్కారు వైద్యశాఖలో కొలువుచేయు కాయన్నఅను వానిపై తేబడిన ఖూనీకేసును విచారించిరి. జూరీ యున్నది తప్పని చెప్పిరి. అయితే న్యాయమూర్తులు జూరీ అభిప్రాయముతో ఏకీభవింపక కాయన్నను వదలిపెట్టిరి. కాయన్న మద్రయ్య అనువానిని జంపెనట.

హుసేనుకు సంస్థాన స్కాలర్షిప్పు

గతసంవత్సరము ఉత్తీర్ణులగు విద్యార్థులలో ప్రథముడై విశ్వవిద్యాలయము యొక్క మెడలును సంపాదించిన హుసేను అను బి యస్. సి. (భౌతికశాస్త్రము) విద్యార్థి బ్రిటనులో చదువు సాగించుటకై సంస్థానపు స్కాలర్షిప్పు ఒసగబడినాడు.

ఉద్యోగ నియామకములు మొదలైనవి

జిల్లా పోలీసుల డిప్యూటీ డైరెక్టరగు మహమ్మదు యూనసుగారు సెలవుపై పోవుటచే ఆ స్థానములో మజహరుద్దీన్ సాహెబుగారు కొంతకాలముమాత్రము పనిచేయునట్లు నియమింప బడిరి.

సైనిక కార్యదర్శికి సహాయకుడగు అబ్దుల్ హమీదు రిజిస్ట్రేషను శాఖయొక్క యిన్స్పెక్టరు జనరలుగా నియమింపబడినట్లుగా సమాచారము గలదు.

ఇంతవరకు పంజాబులో విద్యాశాఖకు డైరెక్టరుగా నుండిన సర్ జార్జి ఆండర్సనుగారు ఈమధ్యనే ఏర్పరుపబడిన ఉస్మానియా విశ్వవిద్యాలయపు ప్రొఫెసరుల పదవికి నియమింపబడిరి. వారు సెలవు ముగించుకొని యింగ్లండు నుండి జూలైలో వచ్చి పని పూనుకొందురు.

ముసారాణి శాఖకు ప్రధానియగు హాజీమహమ్మదు సేసుగారు రజబన్నాగా నున్నందున వారిస్థానమున షేక్ మహమ్మదు అలీ ఖానుగారు తాత్కాలికముగా పనిచేసెదరట.

హైకోర్టు జడ్జియగు పండిత కిషన్ రావుగారు ఈ నెలాఖరున ఉద్యోగమునుండి విరమించుకొనెదరట. వారి యుద్యోగమునకు స్వరూపనారాయణ మిశ్రాగారు ఉద్యోగము నిరాకరించునట. తాత్కాలికముగా కార్యాలయములో దినసరి డైరెక్టరుగు మహమ్మదు అలీగారు పనిచేయుదురు.

రాకపోకలు

యువరాజుగారు యువరాణిగారితో నచ్చి యింటికి గారతోను వదలి ౨౭వ తేది రాత్రి బొంబాయికి పోవు టకై హైదరాబాదు వదలిరి.

మహాసంవత్సరీంచిన మల్లన్ సాహెబు గారు ౨౫వ తేది వికారాబాదుకు బయలుదేరిరి.

జిల్లా సి. ఐ. డి. పోలీసుల డిప్యూటీ డైరెక్టరు జనరలగు ఏ. హాల్. బెప్పుగారు సాంగారెడ్డి బాటకు. టీరను సంచారార్థం పోయిరి.

సాంగేరేవు సుంకముల హెచ్చింపు

సాంగేరేవు సుంకములు ౧౯౩౦ లో ఉన్నవ్పటివాటికంటె యిప్పుడు చాలా మారినవి. ఈ క్రొత్త మార్పు మే ౨౭వ తేది ఉదయమే సాంగేలో ప్రకటింపబడెను. ముఖ్యమైన మార్పులు ఏవనగా, ప్రత్తి, ఉన్ని, పట్టు, కృత్రిమమైన పట్టు—వీనితో చేయబడిన గుడ్డలమీద విధింపబడు పన్నులో హెచ్చింపు. అనేక సంవత్సరముల హెచ్చింపు మారుండినది సాటపడదీ చేయబడినది. కొన్ని ఆహార పదార్థములలో కూడ, ముఖ్యముగా హైనావా సమయోగించుకొను తమాషా వస్తువులపై, విధింపబడు సుంకములు విశేషముగ హెచ్చింపబడినవి.

"దుర్భాగములు అసత్యములు"

బెంగాలు పోలీసులపై కాంగ్రెసువారి నేరములు

కామన్సు సభలో హోరుగారి జవాబు

మే ౨౩వ తేదినాడు కామన్సు సభలో స్వీకరించివిధముగ ప్రశ్నలు అడుగబడగా హోరుగారు క్రింది రీతిని జవాబునిచ్చిరి.

టాక్సుమిలియంసు:—ఈమధ్య జరిగిన కాంగ్రెసు సమావేశ సందర్భమున అరెస్టుచేయబడిన కాంగ్రెసుమనుష్యులను పోలీసులు అత్యాచారము చేసిరని ఆరోపింపబడిన అభియోగము ప్రభుత్వమునకు తెలుపబడియుండెనుగదా! ఆ విషయమును బెంగాలు ప్రభుత్వమువారు విచారించి ఇండియా ప్రభుత్వమునకు నివేదించిరా?

హోరు:—బెంగాలు ప్రభుత్వమువారు వివరములుగల ఆ నివేదికను, ఆనివేదికపై తమ అభిప్రాయములను ఇండియా దొరతనము వారికి పంపినారు; అవి యిప్పుడే చేరినవి. వాటిని చూచినచో నేరములు అసత్యములని బుజువగును. ఆవిషయమును బెంగాలు ప్రభుత్వమువారు త్వరలో కమ్యూనిక్ ద్వారా దానిని ప్రకటించుచున్నారు.

విలియంసు:—ఆనివేదిక ఎప్పుడు ప్రజలకు లభ్యమగును?

హోరు:—నోటీసు! నేను సంపూర్ణమైన స్టేట్మెంటు చేయుటకు సిద్ధముగానున్నాను. ఈ సమయమున ఆనివేదిక ఎందుకు లభ్యము కాకూడదో కారణము గోచరించుటలేదు.

మాల్కం జోన్సు:—దెబ్బ లనుభవించినవారి ఫొటోలతోసహా అన్నివివరములుగల సందేశమును మాలవ్యాగారు ప్రకటించినసంగతి మీకు తెలియునా? ఇందువల్ల విచారణ అవసరమని మీరు తలచరా?

హోరు:—మాలవ్యాపండితునివంటి ప్రసిద్ధ భారతీయపురుషుడే ఉద్యోగస్థులకు అసత్యములునగు నేరములతో తనపేరు చేర్చుట నాకు చాల చింతగల్గించుచున్నది. బెంగాలు ప్రభుత్వము స్టేట్మెంటు చేసినగని ర్వాత నేరములు మొదటినుండి కొనసాగకు అసత్యములనిమీరు కనుగొనగలరు.

హాలి (కన్సర్వేటివు):—అసత్యమైన స్టేట్మెంటును చేసినందుకు గాను ఎవరిపైగాని చర్యగైకొనబడునా?

విలియంసు:—తరుచుగా మాలవ్యాపండితుడు సత్యమునే చెప్పునని అందరును ఒప్పుకొందురుకదా?

హోరు:—రెండు సంవత్సరములలో తుద్ధ అబద్ధమైన అత్యాచారములైన నేరములతో మాలవ్యాపండితుడు తెలుపుచుండిరి యున్నారు.

పీకింగు ౨ మైళ్లలో జపానువారు

మే ౨౭నాడు జపానుసేనలు పీకింగు నగరమునకు రెండుమైళ్ల దూరములో నుండెను. పటాలమ్ము నే నగరములోనికి ప్రవేశించి యుండినవచ్చును. టోకియో యుద్ధకార్యాలయమువారు మో నగరాక్రమణముతో పనిచేయుచున్నారు.

"తలకాయలు గెల్చితిని, తోకలు కూడ" మహాత్ముని ధైర్యము

మే ౧౯ వ తేదినాడు మధ్యాహ్నము అన్సారి, బి. సి. రాయ్, దేశ్ముఖ్, పురుషోత్తం పటేలు, జీల్దరు, ఎరుల్కారు, ఘటుకు, ఘర్పూరు — ఈ డాక్టర్లు మహాత్ముని పరీక్షించిరి. పరీక్షించుటకుముందుగా, తర్వాతను అందరును మాట్లాడుకొనిరి. నాడి పరీక్షయు, గుండెపరీక్షయు, నెత్తురు ఒత్తిడిపరీక్షయు, బరువు మొదలగు వాటి పరీక్షయుచేయబడెను. ఒక్కొక్కరు రెండు నిమిషముల కంటె నెక్కువ పరీక్షచేయలేదు. మొత్తముపరీక్ష అంతయు ౧౫ నిమిషములు పట్టెను. బి. సి. రాయ్ గారి పరిదే ప్రధాన పరీక్షయగుటచే వారు దీర్ఘముగా పరీక్షించిరి. వారు అడిగిన అనేకప్రశ్నలకు మహాత్ముడు చిన్న స్వరముతో జవాబిచ్చెను. పరీక్షానంతరము డాక్టర్లందరు ఒక గంటసేపు మాట్లాడుకొని ఈ ప్రకటన గావించిరి. "మహాత్ముడిప్పుడు ౧౧ రోజుల ఉపవాసమును గడిపినాడు. ఏ అపాయ సూచనయులేదు. మొత్తము మీద వారి స్థితిజూచిన డాక్టర్లకు భయముకలుగలేదు. బలహీనతదప్పవారికి లోపములేదు. ఉపవాసములో మొదటి సగమును మహాత్ముడు హాయిగా ఏ చిక్కులేక గడపినాడనియు, వారి నాడియు నెత్తురు ఒత్తిడియు సరిగానున్నవనియును, వారి బరువు లెక్కచూచినరోజుకు అరపౌండుకంటె ఎక్కువగా తగ్గలేదని తెలియుచున్నదనియు, ప్రస్తుతమువారి బరువు ౯౦॥ పౌండ్లున్నదనియు వైద్యులు తలచిరి. మరియు ౧౧ రోజుల ఉపవాసములో ఏ నొప్పిగాని లేకుండుట ఒక గుణమని వారుతలచిరి. పోయిన సెప్టెంబరులో ౬ వ ఉపవాస దినమందే మహాత్ముడు అపాయస్థితికివచ్చియుండ, ఇప్పుడు ౧౨ వ రోజుకూడ మహాత్ముని స్థితిచాల బాగుండుట జూడమిగత ఉపవాసమును కూడ మహాత్ముడు నిరపాయముగా దాటగలరని వారు తలచిరి. మరియొక గుణమేమనగా బుద్ధిశక్తి మంచిమనుకువను కల్గియుండుట. దీనికొక గుర్తేమనగా, ఆ నాడు ఉదయము మహాదేవదేశాయిగారు విడుదలచేయబడుదురని మహాత్ముడెరిగి, జైలువద్దకేవరు పోదురని యడిగిరట. ౮ గంటలకు దేశాయిగారి విడుదలయని చెప్పగా ౭॥ కే వారికొరకు జైలువద్ద ఉండవలసినదని మహాత్ముడు వారిని హెచ్చరించెనట. అంతేగాక యిద్దరు మిత్రులకు పంపవలసిన తంతివార్తలను మహాత్ముడు డిక్టేషను చెప్పెను. మహాదేవదేశాయిగారు వచ్చి గాంధిగారిని చూచి ఆశ్చర్యముతో చాలంత బాగుందురని తానను కొని యుండనట్లు చెల్పిరి.

అన్సారిగారు పరీక్షానంతరము ఢిల్లీకి బోయిరి.

మే ౨౦ వ తేది ఉదయము పత్రికలకునుండి వెల్వడిన బులెటిను పూర్వరాత్రిని మహాత్ముడు హాయిగా గడపినట్లును, వారి ఆరోగ్యము అన్ని విధముల తృప్తికరముగ నున్నట్లును ౨౦ వ తేది ఉదయము మహాత్ముడు కొన్ని జాబులను కొంత ఉత్తరములు చదివి వినిపించుకొనినట్లును దెల్పెను. ఈ నాడు సాయంత్రము బులెటిను కూడ అంతయు బాగున్నట్లు తెల్పెను. ఈ నాడు మహాత్మునికి వికారము రాలేదు. వారు కోరగా సింహగడమునుండి ఊటనీరు తేబడినది. పచ్చి నీటికంటె తియ్యగా నుండుటచే మహాత్ముడు దానిని కోరెను. ఆనీటిలో సోడా కార్బొనేటు కలిపి పుచ్చుకొందురు.

మే ౨౧ వ తేది ఉదయము పత్రికకు బులెటిను పూర్వరాత్రి మహాత్ముడు సుఖనిద్ర బోయినట్లును, వారు ఉత్సాహముగా నున్నట్లును, తెల్పెను. సాయంత్రము బులెటిను చాలా చిన్నది. దినమంతయు సుఖముగ గడచినట్లును, మహాత్ముడు ౧౧॥ కు మౌనవ్రతము దాల్చినట్లును అది తెల్పెను. మహాత్ముడీదినము త్రాగవలసినంతే నీటికి ౬ (ఎంట్లను) త్రాగిరి ఈ రోజు బరువు ౧౧ పౌండ్లు నెత్తురు ఒత్తిడి కూడ తగ్గుచుండెను.

రవీంద్రకవి కార్యదర్శి రాక

రవీంద్రనాథటాగూరు మహాకవి కార్యదర్శియగు చక్రవర్తిగారు మహాత్ముని స్థితిని ఎప్పటికప్పుడు కవి సార్వభౌమునికి తెలియచేయుచుండుటకై ఈ రోజు పర్ణకుటికి వచ్చిరి

మే ౨౨ వ తేది ఉదయపు బులెటిని నిట్లు దెల్పెను. రాత్రినుంచి నిద్రపోయి మహాత్ముడు కడపటి వారపు ఉపవాసమునకు ప్రారంభించుచున్నాడు. బలహీనముగ నున్నను వారికాయాసము లేదు. మొత్తముమీద వారిస్థితి చాలా బాగున్నది. ఈ మధ్యాహ్నము డాక్టర్లు మరల వారిని పరీక్షించెదరు".

డాక్టర్లు మహాత్ముని పరీక్షించి యిట్లు తెల్పిరి. "బరువు తగ్గుటయు బలహీనతయు తప్ప మహాత్మునికన్ని విధముల మునుపటివలెనే బాగున్నది". ఈ కడపటివారము భయపడవలసినదని డాక్టర్లు తలచుచున్నారు. బలహీనత ఈ రోజు ఎక్కువగా నున్నదట. కాబట్టి మహాత్ముని ఎల్లప్పుడు విరామములేక కనిపెట్టి యుండుటకును వారికి ఏ కష్టము కలుగకుండుటకును ఏర్పాట్లు అధికముగా చేయబడుచున్నవి. వారు మంచినీరు త్రాగుటకు కష్టములేక లేచి కూర్చుండుటకు అనుకూలమైన మంచము ఏర్పాటు చేయబడినది. మహాత్ముని ధీశక్తి ఏమాత్రము తగ్గలేదట. దినచర్యనంతయు బహు జాగ్రత్తతో మహాత్ముడు గమనించుచున్నాడు. క్రిందటి రోజున ఒకరు రామాయణ పారాయణము చేయుచుండగా మహాత్ముడు వారిని ఇంకా బాగుగా నేర్చుకొనవలెననిరట. ఇక్కడ అందరికి చేయవలసిన పనులను మహాత్ముడు జాగ్రత్తతో చెప్పుచున్నాడు. మౌనవ్రతములో చెప్పవలసిన మాటలను నిలుకడ గలిగిన పెద్ద అక్షరములతో మహాత్ముడు వ్రాసెను. సాయంత్రపు బులెటిను దినమంతయు సుఖముగ గడిచినట్లును బరువు ౮౨ పౌండ్లున్నట్లును తెల్పెను. ఈ సాయంత్రమే గాంధిగారి మూడవ కుమారుడు పర్ణకుటికి వచ్చెను. ఉపవాసాంతము వఱకు వారుందురు. ఈ సారి వైద్యపరీక్ష గురువారము జరుగును. అప్పటికి అన్సారిగారు వచ్చెదరు.

౨౩ వ తేది ఉదయము మహాత్ముని చూచి వైద్యులలో ఒకరు ఆ ఉదయపు బులెటిను చూచి ఉపవాసము ముగియుకొలది బులెటిన్లు పొట్టివగు చున్నవి' అనిరి. పూర్వరాత్రి గాంధిగారికి సుఖనిద్ర పట్టినట్లు బులెటిను తెలిపెను. ఈ దినముదయము మహాత్ముని బలహీనత్వచిహ్నములు తగ్గెను! బి సి రాయిగారుగాడు ఎట్లున్నదని అడుగగా మహాత్ముడు "తలలుగెల్చినాను, తోకలు కూడా" అని చెప్పెను

చీనావారుజపానువారికిలొంగినట్లే!

చీనా అపజయములు, జపాను జయములు

చీనా జపానుల యుద్ధములో యింతవరకు జపానువారికే విజయము కలుగుచున్నట్లు తెలియుచున్నది. మే ౧౧ వ తేదినాటి (శ్రీ వెస్ట్) వార్తలు జపానువారు పెకింగు ప్రజలను భయపెట్టుటకై బాంబుల జల్లినవియు జపానువారు స్థిరముగ ప్రయోగించుచున్నను చీనావారి నాంటిన్స్యాంకు దక్షిణముగానుండు పెకింగు ద్వారములను ధైర్యముతో రక్షించుచున్నట్లును చెప్పుచుండెను.

గ్రేటువాలుయొక్క చైనా భాగముప్రక్క జపానువారు భయంకరముగా బాంబులను ప్రేల్చి చైనా సేనలను తరుమగొట్టుచు తూను నదినిదాటి పోయిరి. జపాను సేనలముందు భాగము టూంగానుకడ బ్రిటిషువారి కెయిలాను గనుల వద్దకు పోయిరి. చైనావారు పెంటిక్యాను వదలిపోయిరి.

జపానువారు టీన్సినుకు ౭౫ మైళ్ళ ఉత్తరమునయుండు ఫెంగ్‌జనుకు కొల్లలను పంపిరి. "నిహోన్" ... మైళ్ళ దూరమున జపానువారు సేనల సిద్ధము చేసికొని పెకింగునకు ౧౦ మైళ్ళ దూరములోనున్న మియున్‌షీను అను ముఖ్య ప్రదేశమును జపానువారు వశపరుచుకొనిరి. చైనావారు ఆ ప్రదేశము ఇంకను మాచేతిలోనే ఉన్నదని చెప్పుచున్నను పెకింగు, టీన్సినులలోని ప్రజలు భయపడి అసంఖ్యాకముగ పారిపోవ మొదలిడిరి. చైనా అధికారులు అవలంబించిన సైనిక శాసన విధానముకూడ వారిని నాపజాలక పోయెను. జపానువారలు వంచేను ఆక్రమించుకొని టీన్సినుకు పోవు రైలుమార్గము మీదుగా ... నడిచిరి. మియున్‌షీను నుండి ... ముఖద్వారము వరకు ఉత్తరచైనాలో చైనావారికి లోబడని స్వతంత్ర రాజ్యము నొకదానిని ఏర్పరచవలెనని జపాను ఉద్దేశ్యము. ఈ ఉద్దేశ్యము మియున్‌షీను ఆక్రమణతో నేసముప్పాతిక పాలు నెరవేరెను.

పెకింగుయొక్క ఉత్తర రాజధానిలో జపానువారు వేసిన బాంబులదెబ్బతో పెకింగుకు ౧౩ మైళ్ళ తూర్పుననున్న టుంగుచౌలో విద్యార్థులు అమెరికా మిషనరీ పాఠశాలలను వదలిపోవలసి వచ్చెను. జపానువారు చైనావారి టూంగుచాను పట్టణముపై బాంబుల వర్షము కురిపించిరి. అక్కడ బ్రిటిషువారి కెయిలాను గనులు గలవు. ఈగనులలో మరియొక ముఖ్యప్రదేశమగు కాయేఅను చోటువైపు జపానువారు పోయిరి. చైనావారింత యెదిర్చినను లాభము లేదాయెను.

ఇట్లు జపానువా రంతముగను జరుగుచున్నను, చీనావారు పెకింగునకు ౪౦ మైళ్ళ పశ్చిమముననున్న చిచౌఅను ప్రదేశమునకు ౪౦మైళ్ళ ఉత్తరముననున్న మియున్‌షీను నాముకొని యున్న ప్రదేశమును మాత్రమే జపానువారిచే వశపరుచుకొనబడినదేగాని మియున్‌షీను వశపరుచుకొనబడలేదని చెప్పుచున్నారు.

జపానువారిజయము రూఢమైనట్లే యున్నది. అఖరుకు జపానువారి ఏర్పాట్లకు చైనావారు సమ్మతించుటకు సిద్ధమైనట్లున్నది. సమ్మతించుచో జపానువారు పెకింగు, టీన్సినుల మీదికి పోరు. కాని ఉత్తర చైనాలో మాత్రము శాంతియేర్పడి మాంచూకోవలె మరియొక రాష్ట్రము నేర్పరుపబడువరకు జపానువా రచటనే యుందురు. అటుతర్వాత గ్రేటువాలు వైపు మరలిపోయెదరట.

మే ౨౦ వ తేది ఉదయము పెకింగు పట్టణముపై జపానువారి బాంబుల విమానములు భయముగొల్పుచు సంచరించెను. బాంబులు మాత్రము వేయబడలేదు. ఈచర్యకు కారణము తెలియుటలేదు. అయితే పెకింగు నగరములో జపానువారికి ప్రాతికూలమైన ఉద్రేక మేర్పడుట వలన అచటి జపాను పౌరులను సుమారు వేయిమందిని రాయబారుల ఆఫీసులోనికి మార్చదలచినట్లు జపాను రాయబారాధికారులు చెప్పుటచూచి పెకింగు మీదకూడ ఏదో యుద్ధము జరుగబోవుచున్నట్లున్నది.

ఉత్తర చీనాలో "హువాపెన్" అను పేరుతో ప్రత్యేకమైన రాష్ట్రము నొకదానిని ఏర్పరచుటకై జనరల్ షేకుహాంవాన్ గ్సింగు నాయకత్వమున చీనా సేనలు ఎనుబదిరెండు విఫల ప్రయత్నములైనట్లు నిప్పన్ డెంపో అను జపాను న్యూస్ ఏజన్సి ప్రకటించినది. షేకుగారు తన ప్రయత్నము చెడగానే రాజీనామా నిచ్చిరట.

వేల చైనీయులు చచ్చుట

వాన్సిక్స్నుకు దక్షిణమున జరిగిన యుద్ధమందు ౪౦౦౦ చైనీయులు చచ్చినట్లు లండనులో చైనా రాయబారి ప్రకటించెను

టీన్సిను రైలు స్టేషనులో బాంబు

ఎవరో దుర్మార్గుడు టీన్సిను రైలుస్టేషను జనులు గుంపులుగా నున్నప్పుడు బాంబు వేయుటవలన నూరుమందికి పైగా, కొందరు చచ్చిరి మిగతవారికి గాయములయ్యెను. ఆ సమయములో స్టేషనునందే సేనలును యుద్ధమునుండి తలదాచుకొన్న వారును ఉండిరి. చైనా పోలీసు ముఖ్య కార్యాలయమువద్ద మరియొక బాంబు ప్రేలెను. అచట ఉన్నవారందరు భయపడిరి ఈరెండు బాంబులను కారకులెవరో తెలియుటలేదు కాని చీనావారు జపానువారికి లొంగుటకు ఒప్పుకొనుట యిష్టములేనివారెవరో అట్లు చేసిరని అనుకొనబడుచున్నది.

చైనా తూర్పు రైల్వే తగాదా

సోవియటు రాయబారి యగు ట్రొయనోవిస్కీగారు జపానువిదేశాంగ మంత్రియగు కౌంటు ఉచిడాగారిని చూచి మాంచుకో అధికారులు చైనా తూర్పు రైల్వేను కొనేపక్షమున సోవియటువారు మాంచుకోను స్వతంత్ర రాష్ట్రముగా ఒప్పుకొనగలరని చెప్పెను.

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు,	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులలో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థము మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతకన్న ఎక్కువ ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు గలవగల పాలసీలను క్రమముగా ఇవ్వగలము.

చెక్కుల ద్వారా సేవింగ్సు బ్యాంకు లెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్ల యొక్క అనుకూలముకొరకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుండి డబ్బును చెక్కుల ద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు

[illegible] రోడు, హైదరాబాదు (దక్కన్) — జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్)

స్వతంత్రము పొందుటకు



ఉద్యోగము పొందుటకంటెయు, నిరుద్యోగము నివారణము కంటెయు స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1. [illegible]	4. [illegible]
2. [illegible] వేతనము	5. [illegible] ఉపయోగపడు పద్ధతులు
3. [illegible]	6. [illegible]

[illegible] విజయము [illegible]

[illegible]:— మా పట్టాలు రక్షకాసేరవు.
అనేక లాభములు ప్రతి పట్టాకును గలవు.
[illegible] చెల్లించిన, ఆకస్మిక ప్రమాదముల వలనలాభములుగలవు.
మా నిష్పలత్వము నిస్సందేహము.
పాలసీలు హాలీ నాణెములో నివ్వబడును.

వివరములకు

ది స్టార్ ఆఫ్ యిండియా లైఫ్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి: హనుమకొండ

[illegible]:— (Singhvee) — [illegible]

G. Raghunathmull Banker

జి. రఘునాథ్మల్, బ్యాంకర్

హైదరాబాదు — దక్కన్

మిసర్స్ థామస్ కుక్ అండ్ సన్ బ్యాంకర్స్, లిమిటెడ్,

[illegible]

హైదరాబాదులో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుడు.

అన్ని విధములైన వర్తక వ్యాపారము మరియు [illegible] వ్యాపారమును చేయుదుము.

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలో కెల్ల శ్రేష్ఠము

ఈ మాత్రలు

[illegible]

[illegible] మాత్రలుగల డబ్బీ ఒకటి వెల ౧-౦-౦

[illegible]

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసి,

28 [illegible] మద్రాసు.

శ్రీకృష్ణా సోపు ఫ్యాక్టరి

నిజాం సబ్బు

[illegible]

[illegible] ఫేక్ చాంద్ (ప్రొప్రయిటర్).

కాలేరు క్రిష్టయ్య అండ్ బ్రదర్స్

[illegible], సికింద్రాబాదు-దక్కన్

స్వదేశి స్టేషనరి కావలయునా?

[illegible]


[illegible]
[illegible]
[illegible], హైదరాబాదు

శ్రీకృష్ణాభవను హోటలు

ఆబిద్ బిల్డింగు హైదరాబాదు

[illegible] భోజనము సకాలమునను లభించును. [illegible] లభించును. కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

Sree Krishna Bhavan Hotel.



మరియొకదానితోపనిలేని

యల్మాక్, ఏ. వడ్లమరలు

మా "యల్మాకు" వడ్లమరలు వడ్లుదంచి బియ్యముచేయు పరిశ్రమలో అనేక సంవత్సరముల అనుభవ ఫలితముగా మా 'యల్మాకు' వడ్లమరలు చేయబడినవి. అవి అన్నిరకముల బియ్యమునకు సరిపోవును. మా మరలకు మంచి యంత్రములును, యలివేటర్లును, హాపర్లును, షాఫ్టింగులును, బెల్టులును మొదలైనవి గలవు. అవి వాటంతటనే పనిచేయును. ఆ మరలు వడ్లను శుభ్రముచేయును, పొట్టు తీసివేయును, పొట్టు తీయబడిన బియ్యమునుండి వడ్లను వేరుచేయును, బియ్యమును తెల్లగా పాలిషు చేయును, ఆ బియ్యమునంతా ఒకచోట సరిగాచేర్చును. ప్రతి యంత్రము కూడా యిప్పటి బియ్యమునకు అనుకూలముగా సరి జేసికొన వచ్చును. అందువల్ల మంచి తెల్ల బియ్యము ఎక్కువగా తయారు చేయుటకు వీలగును.

పెద్ద కట్టడములు అక్కరలేదు. గట్టి మూలమట్టమున్న మరను పొడిగానుంచుటకు పైకప్పును చాలును.

ప్రతి 'యల్మాకు' వడ్లమరకూడా పూర్తిగా మా వర్కుషాపులో స్థాపింపబడును. అప్పుడు పూర్తిగా పరీక్షించి ప్రతిభాగము జాగ్రత్తగా గుర్తుపెట్టబడును. మొరటు దాని సంగతి తెలియకున్నను ఆ మరను స్థాపింపగలరు.

వివరములకు వ్రాయుడు.—

పాట్నీ అండు కో

చేతి పంపులను, పిండిమరలను మొదలగువాటిని స్టాకుంచుకొనువారు
61 జేమ్సువీధి, సికింద్రాబాదు.

Patny & Co.

Stockists of Hand pumps, Flour mills etc etc.
61 James Street, Secunderbad.

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను

పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒకబుడ్డి వెల రూపాయి
పోస్టు ఖర్చులు ౯ అణాలు
ఎల్ల షాపులందును దొరకును

K. T DONGRE & Co,

GIRGAUM, BOMBAY

నకలు మందులను చూచి మోసపోకుడు



అనేక హిందూదేశ ... నలుబది సంవత్సరములు ఖ్యాతి గాంచినది

నొప్పుల కన్నింటికి బ్రహ్మాయుధము వంటిది

గోలకొండ హైద్రాబాదు ఏజంట్లు:—
గోవర్ధనదాసు, గోపాలదాసు, వర్తకులు, ... హైద్రాబాదు దక్కను.

G No N 45

Reg No. M. 2185

STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy